యస్వీయూలో ఏపి పిజి మరియు ఏ పి ఐ సెట్స్-2023స్పాట్ అడ్మిషన్స్ -డైరెక్టర్ డి. ఓ.ఏ.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా పిజి (ఎం ఏ, ఎం యస్సీ & ఎం కాం)మరియు ఐ సెట్ (యం బి ఏ&ఎం సి ఏ) చేరదలచిన విద్యార్థులకు ఉన్నత విద్యామండలి మరో అవకాశం కల్పించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయం పక్షాన ఆచార్య శ్రీ మురళీ ఒక ప్రకటనలో తెలిపారు.యస్వీయూలోని వివిధ కళాశాలల్లో కొన్ని శాఖల్లో వున్న ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామని చెప్పారు.ఈనెల 23 న ఖాళీలను వెబ్సైటులో చూడవచ్చని,26/12/2023 నుండి 29/12/2023 లోపు పీజీ సెట్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ ,స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తామని , అలాగే 26/12/2023 మరియు 27/12/2023 తేదీల్లో ఐ సెట్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్ , స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని డిఓఏ డైరెక్టర్ ఆచార్య శ్రీ మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు . పైన తెలిపిన తేదీలలో ఇప్పటి వరకు సీట్లు పొందని విద్యార్థులు డిఓఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చని తెలియజేశారు. పిజి సెట్లో , ఐ సెట్లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని,రెండు ఫేజ్ లలో పిజి /ఐ సెట్ లో గతంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులని, అలాగే స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన వారికి ఫీ రియంబర్స్ మెంట్ సౌకర్యం వర్తించదని ,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.మరిన్ని వివరాలను ఖాళీలను svuniversity.edu.in/doa వెబ్ సైట్ ద్వారా పొందవచ్చన్నారు.

ఇట్లు

డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

22/12/23

DIRECTOR
DIRECTORATE OF ADMISSIONS
S.V. UNIVERSITY, TIRUPATI